ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 31.07.2025 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కాళేశ్వరం ప్రాజెక్టులో చోటు చేసుకున్న అవినీతిపై విచారించిన పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను ఈరోజు రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది.

2. తెలంగాణలో పార్టీ మారిన శాసన సభ్యుల అనర్హతపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు శాసన సభాపతి ఆదేశించింది.

3. రాష్ట్రంలో మరో డిస్కం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

4. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల ముఖ గుర్తింపు హాజరు రేపటి నుంచి అమలులోకి వస్తుంది.

**కాళేశ్వరం – ఘోష్ నివేదిక**

కాళేశ్వరం ప్రాజెక్టులో చోటు చేసుకున్న అవినీతిపై విచారించిన పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను ఈరోజు రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ , రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాకు నివేదికను సీల్డ్ కవర్ లో అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లోపాలు , అవినీతిపై 15 నెలల పాటు విచారణ జరిపారు. ఈ కమిషన్ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన అవకతవకల ఆరోపణలపై పూర్తి విచారణ జరిపింది. ఈ నివేదికను రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి రాహుల్ బొజ్జా అందజేస్తారు.

**SDP**

**అనర్హత కేసు-సుప్రీం**

తెలంగాణలో పార్టీ మారిన శాసనసభ్యుల అనర్హతపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు రాష్ట్ర స్పీకర్ ను ఆదేశించింది. తమ పార్టీ తరపున గెలిచి పార్టీ మారిన 10 మంది శాసన సభ్యులను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు జనవరి 15న దాఖలు చేసిన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ , జస్టిస్ జార్జ్ మసీహ్ లతో కూడిన ధర్మాసనం విచారించింది. ఫిరాయింపుదారులను న్యాయస్థానమే అనర్హులుగా ప్రకటించాలన్న విజ్ఞప్తిని ధర్మాసనం తోసిపుచ్చింది.

**డెస్క్**

**డిస్కం-సీఎం**

రాష్ట్రంలో మరో డిస్కం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుత ఉత్తర , దక్షిణ డిస్కంలు వాణిజ్య కార్యకలాపాలు చేపడుతుండగా, కొత్తగా ఏర్పడే సంస్థ ప్రభుత్వం రాయితీలపై అందించే విద్యుత్ పథకాలను పర్యవేక్షిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. వ్యవసాయంతో పాటు ఇళ్లు , పాఠశాలలు, కళాశాలలకు అందుతున్న ఉచిత విద్యుత్ పథకాలను దీని కిందికి తీసుకురావాలని నిన్న హైదరాబాద్ లో ఇంధన శాఖపై జరిగిన సమావేశంలో ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని గిరిజన ప్రాంతాలు, ఆదివాసీ తండాల్లో ఇందిర సౌర గిరి వికాస్ పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని సూచించారు. మూడేళ్లలో 2 లక్షల పైచిలుకు గిరిజన రైతులకు ఈ పథకాన్ని వర్తింప చేయాలని , ఆరు లక్షల ఎకరాలకు సౌర విద్యుత్ పంపుసెట్లను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు.

**డెస్క్**

**ఈఆర్ సీ-ఉత్తమ్**

కాళేశ్వరం నీటిపారుదల సంస్థకు ఇచ్చిన రుణాలను రీషెడ్యూల్ చేయాలన్న వినతిపై కేంద్ర కేంద్ర గ్రామీణ విద్యుత్ సంస్థ-ఈఆర్ సీ- సీఎండీ జితేంద్ర శ్రీవాస్తవ సానుకూలంగా స్పందించారని నీటి పారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. తక్కువ వ్యవధిలో అధిక వడ్డీ చెల్లించడం గాడిన పడుతున్న రాష్ట్రానికి భారంగా మారిందని ఆయన నిన్న ఢిల్లీలో శ్రీవాస్తవకు వివరించారు. భవిష్యత్ లో తీసుకొనే రుణాలను తక్కువ వడ్డీపై ఇస్తామని హామీ ఈఆర్ సీ హామీ ఇచ్చిందని చెప్పారు.

**డెస్క్**

**హైకోర్టు-పదవీ స్వీకారం**

రాష్ట్ర హైకోర్టులో అదనపు న్యాయమూర్తులుగా నలుగురు ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు. జస్టిస్ గౌస్ మీరా మొహినుద్దీన్ , జస్టిస్ సుద్దాల చలపతిరావు , జస్టిస్ వాకిటి రామకృష్ణారెడ్డి, జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్ తో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ ప్రమాణం చేయించారు.

**డెస్క్**

**నల్గొండ జిల్లా –కోమటిరెడ్డి**

నల్గొండలో 40 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న నర్సింగ్ కళాశాల భవనానికి రహదారులు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నల్గొండ వైద్య కళాశాలకు అనుబంధంగా నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయడం సంతోషదాయకమని అన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డయాలసిస్ విభాగం స్థాయి పెంపు పనులను ఆయన ప్రారంభించారు. త్వరలో మిర్యాలగూడలో పీజీ కళాశాల ఏర్పాటు చేస్తామని , మిర్యాలగూడ – నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రులను 100 పడకల స్థాయికి పెంచుతామని మంత్రి చెప్పారు.

**పీటీసీ –నల్గొండ**

**తుమ్మల-ఎరువులు**

ఎరువుల సరఫరాకు సంబంధించి బీజేపీ నాయకులు పొంతనలేని ప్రకటనలు చేస్తున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ కు అవసరమైన ఎరువుల గురించి ప్రభుత్వం అడుగుతుండగా , ఆ పార్టీ నాయకులు యాసంగి గురించి మాట్లాడడం వింతగా ఉందని వ్యాఖ్యానించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు కేంద్రం 9.80 లక్షల టన్నుల యూరియా కేటాయించి , 4.36 లక్షల టన్నులు సరఫరా చేసిందని చెప్పారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సత్వరం విడుదల చేయాలని కోరుతూ కేంద్రానికి లేఖ రాసినట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

**డెస్క్**

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

**విద్యుత్ సర్వీసులు**

విద్యుత్ మీటర్ల దరఖాస్తుదారులకు సింగిల్ విండో వ్యవస్థ ద్వారా సర్వీసులు సత్వర మంజూరు అవుతాయని ఆసిఫాబాద్ జిల్లా విద్యుత్ శాఖ అధికారి శేషారావు చెప్పారు. ఈ విధానం వల్ల పారదర్శకత మరింత పెరుగుతుందని అన్నారు. 11కేవీ ఓల్టేజ్ దరఖాస్తులను పరిశీలించి ఒకటి, రెండు రోజుల్లో వినియోగదారులకు సమాచారం అందజేస్తామని ఆయన చెప్పారు.

**పీటీసీ – ఆసిఫాబాద్**

**గరీబ్ కల్యాణ్ అన్న యోజన**

ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకం ఉచిత రేషన్ బియ్యం అందడం పట్ల రాజన్న సిరిసిల్ల జిల్లా లబ్ధిదారుల హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై చందుర్తి మండలం , మల్యాల గ్రామానికి చెందిన దొంతుల అశోక్ ఆకాశవాణితో మాట్లాడుతూ..

**........... బైట్ ........**

**పీటీసీ...రాజన్న సిరిసిల్ల**

**టీచర్ల హాజరు**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ముఖ గుర్తింపు హాజరు-ఎఫ్ఆర్ఎస్- రేపటి నుంచి అమలులోకి వస్తుంది. గత ఏడాది ఫిబ్రవరిలో పెద్దపల్లి జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు చేసిన ఈ విధానాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తున్నారు. రాష్ట్ర విద్యాశాఖ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలు , కేజీబీవీ, మోడల్ పాఠశాలలు , జనరల్ గురుకులాలకు సంబంధించి 1.20 లక్షల మంది ఉపాధ్యాయులు ఉన్నారు.

**డెస్క్**

**వనపర్తి జిల్లా**

వనపర్తి జిల్లా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు పీఎంశ్రీ నిధులను సమర్థవంతంగా వినియోగించడంలో చిట్యాల మహాత్మ జ్యోతిరావ్ పూలే గురుకుల పాఠశాల ప్రముఖ స్థానంలో నిలిచింది. దీనిపై పాఠశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ గురువయ్య గౌడ్ ఆకాశవాణితో మాట్లాడుతూ....

**సౌండ్ బైట్ : గురువయ్య గౌడ్, ఇంచార్జీ ప్రిన్సిపల్**

**పీటీసీ -వనపర్తి**

**వాతావరణం**

రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల

వేగంతో గాలులు వీయవచ్చని పేర్కొంది. హైదరాబాద్ లో పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని తెలిపింది. ఇలా ఉండగా, శ్రీశైలం జలాశయం నుంచి నాగార్జునసాగర్ కు భారీగా వరద నీరు చేరుతుండగా , 26 గేట్లను ఎత్తివేసి నీటిని వదులుతున్నారు. దాదాపు 2.50 లక్షల క్యూసెక్కుల వరద నీరు చేరుతుండగా అదేస్థాయిలో నీటిని వదులుతున్నారు. దిగువన ఉన్న పులిచింతల ప్రాజెక్టు నీటి కుండల మారింది. విజయవాడ ప్రకాశం బ్యారేజ్ వద్ద గంట గంటకు పెరుగుతున్న వరద ఉధృతి పెరుగుతోంది. 15 గేట్లను ఏడు అడుగులు, 55 గేట్లను ఆరు అడుగుల మేర ఎత్తి నీటిని సముద్రంలోకి వదులుతున్నారు.

**డెస్క్/పీటీసీ - నల్గొండ**

**తిరుమల**

తిరుమల వేంకటేశ్వర స్వామిని శ్రీవాణి టికెట్లపై దర్శన కొత్త దర్శన వేళలు రేపటి నుంచి అమలులోకి వస్తాయి. ప్రస్తుతం ఉదయం పదిన్నర గంటలకు ఉన్న దర్శన సమయం సాయంత్రం నాలుగున్నర గంటలకు మారుతుంది. అయితే , అక్టోబర్ 31వ తేదీ వరకు ఆన్ లైన్ లో టికెట్లు పొందిన వారికి ఉదయం 10 గంటలకే దర్శానానికి అనుమతిస్తామని తిరుమల తిరుపతి దేవస్థానం తెలిపింది. భక్తుల సౌకర్యం దృష్ట్యా ఇక మీదల ఉదయం 10 గంటలకు టికెట్లు జారీ చేసి సాయంత్రం నాలుగున్నర గంటలకు దర్శనానికి అనుమతిస్తారు.

**డెస్క్**

**పోలీస్ డ్యూటీ మీట్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ – 2025 ఈరోజు ప్రారంభమైంది. రాష్ట్ర పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిష్త, అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 8

జోన్ల నుంచి సుమారు వెయ్యి మంది హాజరవుతారు. సైంటిఫిక్ ఎయిడ్ యాంటి సబటేజ్ చెక్ , కంప్యూటర్, డాగ్ స్కాడ్, తదితర 20 విభాగాల్లో పోటీలు జరుగుతాయి.

**పీటీసీ – వరంగల్**

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.